జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు : 14




2 లో..

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యాభివృద్ధి..



## తెలంగాణ కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జిల్లా కన్వీనర్ గా రధారపు బిక్షపతి, కో - కన్వీనర్ గా గంగాధర వెంకటేశ్వర్లు ఎన్నిక

తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కంభంపాటి సతీష్



2 లో..

## కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి
# నల్లగొండ జిల్లా

భవిష్యత్ లోనూ అద్భుతమైన విజయాలు సాధించాలి

సమాజాన్ని నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తుంది

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకే ఈ నెల 25 న మేఘా జాబ్ మేళా

మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

9 లో..




## మంత్రి ఉత్తమ్ కి ఆహ్వానం

కోదాడ టౌన్,అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి):

ఈనెల 26వ తేదీన రిపోర్టర్ దాచేపల్లి సతీష్ వివాహ వేడుకకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆహ్వాన పత్రిక బుధవారం అందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ల ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, దిశ వాసు, రమేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.





7 లో..

## ట్రిబుల్ ఆర్ రూట్ మ్యాప్ పరిశ్రమలను కాపాడేలా ఉంది

ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ ను శాస్త్రీయంగా రూపొందించాలి

- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

భూ నిర్వాసితులకు మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించాలి. . ఎమ్మెల్సీ సత్యం

## మునుగోడుకు మీరు కూడా స్థానికేతరులే..
# పోటీ ఎందుకు చేశారు..!

మీకు లేని స్థానికత మద్యం టెండర్లకు మాత్రమే ఎందుకు

మునుగోడుకు మద్యం పరిచయం చేసింది మీరే కదా

మీరు గెలవడానికి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు

అభివృద్ధి కోసం ఓట్లు వేస్తే మాటలే తప్ప చేతలు లేవు

చర్లగూడెం ప్రాజెక్ట్ లో బిఆర్ఎస్ చేసిన పనులు తప్ప కాంగ్రెస్ చేసింది శూన్యం

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై బిఆర్ఎస్ నేతల ఫైర్

2వ పేజీ



# తెలంగాణ కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా కన్వీనర్ గా రధారపు బిక్షపతి, కో - కన్వీనర్ గా గంగాధర వెంకటేశ్వర్లు ఎన్నిక**

**తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కంభంపాటి సతీష్**

**నల్గొండ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా కంభంపాటి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో మంగళవారం నాటికి పాత జిల్లా కమిటీ ని 6 నియోజకవర్గాలు 33 మండలాల కుమ్మర్ల సమక్షంలో రద్దు చేసుకొని నూతన కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా కంభంపాటి సతీష్, నిదానంపల్లి వెంకటస్వామి, చిట్టిమల్ల దశరథ, కంచర్ల రాము, మహిళా జిల్లా అధ్యక్షురాలుగా ఎగిరిశెట్టి అనిత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు ఆధ్వర్యంలో కుమ్మరి కుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్ర కుమ్మరులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. సంగం అభివృద్ధి కోసం యువత ముందుకు వచ్చి సహకరించాలని అన్నారు. కంభంపాటి సతీష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర నాయకులకు ఆమంచి రాజలింగం, ఏడుకొండల వెంకటేశ్వర్లు,



రాధారపు బిక్షపతి, గంగాధర వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి లింగయ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కుమ్మరి కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి సంఘ అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు.

## చిట్యాల శ్రీ భవాని కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సన్మానం

తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ నల్గొండ జిల్లా నూతన కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన కంభంపాటి సతీష్ ను చిట్యాల శ్రీ భవాని శాలివాహన సహకార సంఘం అధ్యక్షుడు ఆరూరి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరి చంద్రం, రాధారపు గిరి, ఖమ్మంపతి మల్లేష్, బొడ్డుపల్లి లింగయ్య, రాధారపు సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడుకు మీరు కూడా స్థానికేతరులే.. పోటీ ఎందుకు చేశారు..!

**మీకు లేని స్థానికత మద్యం టెండర్లకు మాత్రమే ఎందుకు**

**మునుగోడుకు మద్యం పరిచయం చేసింది మీరే కదా**

**మీరు గెలవడానికి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు**

**అభివృద్ధి కోసం ఓట్లు వేస్తే మాటలే తప్ప చేతలు లేవు**

**చర్లగూడెం ప్రాజెక్ట్ లో బిఆర్ఎస్ చేసిన పనులు తప్ప కాంగ్రెస్ చేసింది శూన్యం**

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై బిఆర్ఎస్ నేతల ఫైర్**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలో మద్యం టెండర్ దారులు స్థానికులై ఉండాలని సూచిస్తున్న మీరు కూడా మునుగోడు నియోజకవర్గానికి స్థానికేతరులే కదా అని బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గత రెండు మూడు రోజులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం టెండర్లపై తాను సూచించే ప్రత్యేక నిబంధనలను పాటించాలని లేదంటే టెండర్లు వేయవద్దని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. టెండర్ దారులు స్థానికులై ఉండాలని సూచించడంలో ఆంతర్యం ఏమిటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మీ చేతిలోనే ఉన్నప్పుడు రాష్ట్రమంతా ఒకటే నిబంధనలు పాటించకుండా మునుగోడు వరకు తాను చెప్పినట్టు నడుచుకోవాలని రాజగోపాల్ రెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానికేతర్లు టెండర్లు వేయవద్దంటే ఆ నిబంధన మీకు కూడా వర్తిస్తుంది కదా అని సూటిగా ప్రశ్నించారు. మొదటిసారిగా మునుగోడు నియోజకవర్గం ప్రజలకు మద్యం డబ్బులు ఎరచూపి ఎన్నికల్లో పోటీ చేసింది మీరే కదా అని ప్రశ్నించారు. మీరు గెలవడానికి మద్యం ఏరులై పారించి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసినప్పుడు ఈ నిబంధనలు గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. మీకు మంత్రి పదవి వస్తే ఒక విధానం లేకుంటే మరో విధానం గుర్తుకు వస్తుందా అని నిలదీశారు. ప్రజలు అభివృద్ధి కోసం ఓట్లు వేస్తే మీరు ఆ విషయాలను పట్టించుకోకుండా మద్యం టెండర్ల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు తప్ప చర్లగూడెం ప్రాజెక్టులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం అని ఆరోపించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల నాయకులు తెలంగాణ భిక్షం, చిలువేరు లారీ బిక్షం, జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల శ్రీనివాస్, నాయకులు చిలువేరు వెంకులు, చిలువేరు యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, బాకారం నాగరాజు, దూసరి శ్రీశైలం, చిలువేరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యాభివృద్ధి.. డాక్టర్ సంతోష్ రెడ్డి

**ఎం వి ఆర్ విద్యార్థులకు మెడికల్ అండ్ హెల్త్ పై అవగాహన**

**నల్లగొండ ,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏకాగ్రతతో మంచి చదువులు చదవడం, ఉపాధ్యాయుల బోధనలు వినడం జరుగుతుందని పట్టణంలోని తులసి హాస్పిటల్ ఎండి, ఫిజీషియన్ డాక్టర్ సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న ఎంవి ఆర్ స్కూల్లో శ్రీ రేవతి రామకృష్ణ మెమోరియల్ వాలంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తులసి హాస్పిటల్ డాక్టర్లు సంతోష్ రెడ్డి డాక్టర్ సంస్కృతిలు విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించి వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు చికిత్సలు జరిపి మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి ఉన్నత చదువులు చదవగలుగుతారని నేటి బాలలే రేపటి పౌరులనీ వీరిపైనే దేశ భవిష్యత్తు ముందు ఉంటుందని అన్నారు. నేడు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ ఆయన మార్గంలో పయనించాలన్నారు, విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు చెప్పిన మాటలు వింటూ వృద్ధి లోకి రావాలన్నారు. సెల్ ఫోన్లు వాడవద్దని. బయట పదార్థాలు తినవద్దని విద్యార్థులను కోరారు, అలాగే ఉప్పు పంచదార మైదాపిండి అసలు వాడవద్దని వాటి వలన అనారోగ్య సమస్యలు తీవ్రమైతాయన్నారు, బ్యాలెన్స్ డైట్ పాటించాలని పండ్లు కూరగాయలు ఎక్కువ తినాలని , స్వీట్లు అసలే తినవద్దని సూచించారు .అలాగే రోజు గంట సేపు వ్యాయామం చేయాలని రోజుకు నాలుగు లీటర్ల మంచినీరు తాగాలని సూచించారు, ఏ సీజన్లో వచ్చే పండ్లనుఆ సీజన్లో తినాలని డాక్టర్ సూచించారు. డైట్ లిమిట్ వలన మెదడుకు ఏకాగ్రత కలుగుతుందని దీనివలన చదువులో అభివృద్ధి చెంది ఈ దేశానికి మంచి సైంటిస్టులుగా డాక్టర్లుగా ఇంకా అనేక ఉన్నత ఉద్యోగాలు పొంది ఈ దేశాన్ని ముందుకు నడిపించగలుగుతారన్నారు. భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్య సమస్యలు కలగకుండా విద్యార్థులందరూ హెచ్పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని డాక్టర్ కోరారు. ఈ సమావేశంలో రేవతి రామకృష్ణ మెమోరియల్ వాలంటరీ అసోసియేషన్ చైర్మన్ శేషగిరిరావు , ఎం వి ఆర్ స్కూల్స్ చైర్మన్ కొలనుపాక రవికుమార్, కరస్పాండెంట్ గీత ,పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణ్ ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ అఖిల.



**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:**

గ్రామాల్లో పశువుల కొరకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం పశు వైద్యాధికారి డాక్టర్ అఖిల కోరారు. బుధవారం మండలంలోని బృందావనపురం, సిరిపురం, తెల్లబెల్లి గ్రామాలలో ఆవులకు, గేదెలకు గాలికుంటు టీకాలను వేశారు. బృందావనపురములో ఆవులు 2, గేదెలు 47, సిరిపురం లో గేదెలు 72, తెల్లబెల్లిలో ఆవులు 8, గేదెలు 78 లకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం.

## - మండల విద్యాధికారి వాసం ప్రభాకర్

**నాగారం అక్టోబర్ 15 ప్రజా జ్యోతి.**



మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం పాఠశాలలో ఔషధ మొక్కలు నాటడం జరిగింది. పాఠశాలలో గాలి, నీరు, మట్టి కలుషితం కాకుండా చూసే బాధ్యత మాదే అని యంగ్ ఎర్త్ లీడర్స్ అన్నారు. పాఠశాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మాదే అని, ప్లాస్టిక్ నివారించి భూమిని కాపాడుకుంటామని, నీటిని కలుషితం కాకుండా చూస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణవేణి, శోభారాణి, మధుబాబు, వెంకన్న, వీణ, శంకర్,ఉమాదేవి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి ఎంపీ చామల నివాళి

**తుంగతుర్తి, అక్టోబర్ 15,(ప్రజా జ్యోతి):**

ఇటీవల మృతి చెందిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి బుధవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ నాయకుల తో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు సర్వోత్తం రెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి,తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీగల గిరిధర్ రెడ్డి, ఎల్సోజు పాల్గొన్నారు.



# రెండు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన చలమల కృష్ణారెడ్డి





**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో ఇటీవల మరణించిన రెండు పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న చలమల కృష్ణారెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నందున వారి భవిష్యత్తుకు మరో లక్ష రూపాయలు అందించి చదువుల కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సర్వేలు గ్రామానికి చెందిన మండలోజు కిరణ్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాసమల యాదయ్య, మండల నాయకులు బిట్టు సత్యనారాయణ, అన్నం మల్లేష్, శ్రీ రామోజీ హరికుమార్, చిలువేరు నరసింహ, బైకని నరేందర్, పగిళ్ల కృష్ణ, బోయ నరసింహ, చెక్క నరసింహ, దోతి లింగస్వామి, అబ్బగోని వంశీ, ఏపూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లు అమలు చేయాలి - సీపీఐ




**చింతలపాలెం, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని మంగళవారం అంబేద్కర్ సెంటర్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ను కేంద్రం వెంటనే తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి, బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, వైద్య మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు బీసీ రిజర్వేషన్ బిల్లు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై స్టే విధించడం వల్ల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమని సిపిఐ నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాతినిధ్యం ఉన్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ బిల్లును అమలు చేయించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన, మండల కార్యదర్శి చింతిరాల రవి, చిత్తలూరి వీరబాబు, భీమిశెట్టి సత్యనారాయణ, దొంగల అంకరాజు, చింతల కృష్ణ, సాయి, రాకేష్, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, వీరబాబు ప్రసాదు, తాతా తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువకు గండి... నీట మునిగిన బత్తాయి తోటలు

**హాలియా,అక్టోబర్15(ప్రజా జ్యోతి)**





అనుముల మండలం ఈశ్వర్ నగర్ సమీపంలోని వరద కాలువ కింద ఉన్న డి 8 మైనర్ కాలువకు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గండి పడింది.దీంతో కాల్వ సమీపంలోని మల్ రెడ్డి జనార్దన్ రెడ్డి తోపాటు పలు రైతులకు చెందిన బత్తాయి తోటలు నీట మునిగాయి.రోజుల తరబడి బత్తాయి తోటలో వరద కాలువ నీళ్లు వెళుతుండడంతో బత్తాయి చెట్లు నీటి ఊట పట్టి తోటలు ధ్వంసం అవుతున్నాయి.దీంతో తమకు తీరని నష్టం వాటిల్లుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.అనుముల శివారులో ఉన్న మల్ రెడ్డి జనార్దన్ రెడ్డి ఆయన రైతు బత్తాయి తోట వరకే మైనర్ కాలవను తీయడంతో అక్కడి నుంచి నీళ్లు కాల్వ బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వరద కాలువ నీరు అంత బత్తాయి తోట మీదుగా భారీ వరదగా వెళ్తుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈశ్వర్ నగర్ సమీపంలో వరద కాలువకు పడిన గండిని పూడ్చి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో నూతన ఎంవిఐ చంద్రశేఖర్ గౌడ్ కి ఘన సన్మానం..!

**మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నూతన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా చంద్రశేఖర్ గౌడ్ భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వీరస్వామి పదవి విరమణ పొందగా, ఆయన స్థానంలో చంద్రశేఖర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. కాగా బుధవారం మిర్యాలగూడ ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకుడు వంగాల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి వరప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కందాల శ్రీనివాసచారి,



సెక్రటరీ ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం సొంత ఖర్చుతో టీవీ ఏర్పాటు చేసిన హెడ్మాస్టర్ సలీమా ..అభినందించిన ఎంఈఓ

**మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ):**

మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మెరుగైన విద్య అందించడం కోసం, తన సొంత డబ్బులు వెచ్చించి పాఠశాలకు టీవీ బహుకరించారు మండలంలోని ఉట్లపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె సలీమా. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు సులభతరంగా పాఠాలను బోధిస్తున్నారు. దాని కనుగుణంగా ఇటీవల పదోన్నతి పై ప్రధానోపాధ్యాయురాలుగా వచ్చిన సలీమా 20వేల విలువైన టీవీ ని పాఠశాలలో ఏర్పాటు చేయించింది. బుధవారం మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ పాఠశాలను సందర్శించి డిజిటల్ బోధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా చదువులో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యాభివృద్ధి కోసం విద్యార్థులకు సులభంగా దృశ్య శ్రవణం ద్వారా విషయ అవగాహన పొందుటకు తన సొంత ఖర్చుతో టీవీ ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయురాలు సలీమాను ప్రత్యేకంగా



అభినందించారు. దాతల సహకారం అభినందనీ యమన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# టార్పాలిన్లు,గన్ని బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచాలి

### బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి

**రామన్నపేట, అక్టోబర్ 15 ప్రజా జ్యోతి**

మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు



రైతులకు అందుబాటులో ఉంచి సహకరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి సూచించారు.బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఎక్కడా నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# త్రిపురారం మండల జిపి ఓ ల సంఘం అధ్యక్షుడిగా వల్లంపట్ల పోషయ్య

**మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ):**

త్రిపురారం మండలం (జిపిఓ)ల సంఘం నూతన అధ్యక్షుడిగా వల్లంపట్ల పోషయ్య ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కమిటీలు అధ్యక్షుడిగా దుర్గపల్లి జి పి ఓ గా ఉన్న వల్లంపట్ల పోషయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురవయ్య, ఉపాధ్యక్షుడిగా పల్లా ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా భానోత్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని తహసిల్దార్ గాజుల ప్రమీల,ఆర్ ఐ గుండెబోయిన సైదులు, సీనియర్ అసిస్టెంట్ కల్పన లు ప్రత్యేకంగా అభినందించిప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు అవి రెండ్ల సైదులు, చిలకల సైదులు యాదవ్, అంతటి నరసింహారావు, పగడాల సైదులు, లక్కల్ల లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



**గుండాల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి యాకూబ్ ప్రారంభించి మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు మండలంలోని రైతులు సీజన్ వ్యాధులు నివారణ టీకాలు పశువులకు వేయించాలని అన్నారు కార్యక్రమంలో భాగంగా సుమారు 236 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు గోవిందు, కిష్టయ్య , శ్రీను,నరేష్,శేఖర్ సోమశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ రాణికి అభ్యసన పుస్తకాలు, సామాగ్రి పంపిణీ

**నాంపల్లి,అక్టోబర్ 15(ప్రజా జ్యోతి)**

:మండలంలోని దామెర గ్రామానికి చెందిన దామెర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుతము మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మంగిరాణి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ప్రత్యేక శిక్షణలో 28 సెకండ్లలో భారతదేశంలోని 29 రాష్ట్రాల రాజధానులు చెప్పడం, ఆసియా ఖండంలోని 49 దేశాల రాజధానులను 48 సెకండ్లలో, ఆఫ్రికా ఖండంలోని 53 దేశాల రాజధానులను 53 సెకండ్లలో ఎటువంటి తడబాటు లేకుండా అనర్గళంగా చెప్పడం వంటి ప్రతిభ పాఠవాలను




ప్రోత్సహించడానికి దామెర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు గాదగోని వెంకటేష్ గౌడ్, కర్నాటి గణేష్ గౌడ్ 10,000 రూపాయలు విలువైన గల అభ్యసన పుస్తకాలు, కొత్త దుస్తులు, అభ్యసన సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దామెర పూర్వ విద్యార్థులు మాడుగుల సైదులు, కోనేటి ఎల్లయ్య, చాపల నిరంజన్, చాపల వెంకటేష్, మంగి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, ఇమామ్, వెంకటరమణ, శ్రీహరి,మహేష్ ఉజ్వల,శ్రవణ్, శిరీష, రవి, పాల్గొన్నారు.

# నీటి ప్రవాహానికి పిడిఎస్ బియ్యం ట్రాక్టర్ బోల్తా



**తుంగతుర్తి, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని సంగేం గ్రామం వద్ద బుధవారం హమాలీలు 60 క్వింటాల పిడిఎస్ బియ్యం ట్రాక్టర్ లో లోడ్ చేసుకొని నూతనకల్ మండల పరిధిలోని వెంకేపెల్లి గ్రామంలో డీలర్ షాపుకు తీసుకు వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సంగేం-వెంకపెల్లి గ్రామాల మధ్యలో ఉన్న ప్రధాన రహదారి నుండి అలుగు పోయడంతో నీటి ప్రవాహానికి ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టడం జరిగింది. హమాలీలకు గాని ట్రాక్టర్ డ్రైవర్ గాని ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామ ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా రెండు గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**మునుగోడు, అక్టోబర్, 15 (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారో కో చేపట్టారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించే జీవో నెంబర్ 9 షెడ్యూల్లో చేర్చి ఆమోదించే వరకు బిసి హక్కుల రాస్తారోకో చేపడుతామని గురుజా రామచంద్ర%శీ% మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ నిలబెట్టుకోగా అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు కోర్టు ముసుగులో అడ్డుకోవడం .గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని బిజెపి తెలంగాణ బీసీ సమాజానికి ద్రోహం చేస్తుందని. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రభుత్వం 42 శాతాన్ని రిజర్వేషన్ కల్పించ గా తట్టుకొని బీసీ ద్రోహులు అడ్డుకుంటున్నారని వాటిని తిప్పి కొట్టడంలో సిపిఐ కార్యకర్తలు ముందు ఉంటారని ఈ నెల 18న తలపెట్టిన బీసీ బందు కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలుగూరి నరసింహ తీర్పురి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాసం మండల కార్యవర్గ సభ్యులు మందుల పాండు బండమీది యాదయ్య మాధగోని సత్తమ్మ ఉప్పునూతల రమేషు దుబ్బ వెంకన్న రేవెల్లి అంజయ్య తీర్పారి కృష్ణయ్య కట్కూరి లింగస్వామి కట్ట దశరథ తిరందా శ్రీనివాసులు ఎండి జానీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





# పత్తి రైతులకు "కాపస్ కిసాన్" యాప్‌పై అవగాహన

**చింతలపాలెం, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):**




పత్తి రైతులకు "కాపస్ కిసాన్" మొబైల్ యాప్ వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో, గుడిమల్కాపురం గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశంలో అధికారులు రైతులకు యాప్ వినియోగ విధానాన్ని వివరించారు. రైతులు తమ భూముల్లో పండించిన పత్తిని సీసీఐ కేంద్రాలలోలో విక్రయించాలంటే ముందుగా ఈ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ చేసిన తర్వాత నిర్ణయించిన సమయానికి రైతులు పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి విక్రయించవచ్చని తెలిపారు. కౌలు రైతులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే సీసీఐ కేంద్రాలలో విక్రయించడానికి అర్హత పొందుతారని. అలాగే యాప్‌లోని విభాగం ద్వారా పత్తి నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, మార్గదర్శకాలను కూడా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, జె. దుర్గా భవాని, ఆయా గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోయపల్లి శ్రీను గౌడ్ ను పరామర్శించిన రేగట్టే మల్లికార్జున్ రెడ్డి



**నార్కట్ పల్లి, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగటే మల్లికార్జున్ రెడ్డి బుధవారం ఆయన ఇంటి వద్ద బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ వన్ పుల్లెంల ముత్తయ్య గౌడ్, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణ, నార్కెట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బాణాల భాస్కర్ రెడ్డి, ప్రజ్ఞాపురం శివశంకర్, గోదాల (టెంట్ హౌస్) వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వేముల వెంకన్న గౌడ్, ఉన్నారు.

# విద్యార్థులు బీసీ ఉద్యమానికి సిద్ధం కావాలి...!

**- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

**మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ):**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై విద్యార్థులు ఉద్యమానికి సిద్ధం కావాలని మిర్యాలగూడ లో డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో సమావేశమైన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అణిచివేస్తూ ఉన్నాయి స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు విద్యార్థి లోకం ముందుండి ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విద్యా ఉద్యోగ రాజకీయ రంగం లో పూర్తిగా అన్చివేస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తరహాలోనే బీసీల ఉద్యమం ఉండబోతుందని, ఈ ఉద్యమానికి విద్యార్థి లోకం పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కా నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, శంకర్, నవీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**నిందితుడుకి 7 ఏళ్ల జైల్ శిక్ష, రూ.15 వేల జరిమానా**

**బాధిత బాలిక కి రూ.7లక్షల పరిహారం చెల్లించాలి**

**న్యాయమూర్తి రోజారమణి**

నల్గొండ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా పాక్సో కోర్టు సంచలన తీర్పులకు పేరుగాంచింది. ఇటీవల కాలంలో పలు అత్యాచార కేసుల్లో ని%శీ%దితులకు గతమెన్నడూ లేని విధంగా శిక్షలు ఖరారు చేస్తూ రాష్ట్రం దృష్టి ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో బుధవారం మరో సంచలన తీర్పు అత్యాచార కేసులో గతంలో మాదిరిగానే సంచలన తీర్పు వెలువరించింది. ఓ మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నల్లగొండ పోక్సో కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిదేళ్ల బాలిక పై అత్యాచారా నికి పాల్పడిన ఉప్పల నాగార్జున ( 35 ) కు 7 ఏళ్ల జైల్ శిక్ష, రూ. 15 వేలు జరిమానా విధిస్తూ నల్లగొండ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి రోజారమణి తుదితీర్పు విడుదల చేసింది. 2019 లో సూర్యాపేట జిల్లా మోతే పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదు కాగా 2020 నుంచి కోర్టులో నడుస్తున్న వాదనలు కొనసాగుతున్నాయి. ప్రాసిక్యూషన్ ఆధారాలతో నిరూపించడంతో బాధిత బాలిక కి రూ. 7లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసింది.

# త్రిబుల్ ఆర్ బాధితులకు అమరావతి విధానం అమలు చేయాలి





**త్రిబుల్ ఆర్ రూట్ మ్యాప్ పద్ధతి ప్రకారం జరగలేదు**

**రైతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం**

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : త్రిబుల్ ఆర్ భూ బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి లో అనుసరించిన భూసేకరణ పద్ధతిని (ల్యాండ్ పూలింగ్) అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండలం లోని త్రిబుల్ ఆర్ భూబాధితులతో సిపిఐ నేతలు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బృందం మాట్లాడారు. వారి పంట భూములను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ కోసం ప్రభుత్వం అనుసరించిన పద్ధతి సరియైన విధంగా లేదన్నారు. శాస్త్రీయంగా ఒక విధానం అంటూ లేకుండా ఓ ఆర్ ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ వరకు ఒకచోట ఎక్కువ దూరం మరోచోట తక్కువ దూరం లో రోడ్డు మ్యాప్ ను తయారు చేయడం సరి అయింది కాదన్నారు. చౌటుప్పల్లో దినేష్ కంపెనీ కోసం రూట్ మ్యాప్ మారిందన్నారు. ఏపీలోని అమరావతిలో భూసేకరణ చేసిన విధానాన్ని ఇక్కడ అమలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, నాయకులు కే శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదము తెలిసిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు





**నార్కట్ పల్లి, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి )**

: బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి గోపులాయపల్లి మీదుగా నార్కట్ పల్లి పెద్ద చెరువులో నిండుకుండలా నీరు చేరడంతో అక్కడికి ప్రజలు తండోపతండాలుగా వచ్చి అక్కడి చెరువు వద్ద ఫోటోలు దిగడంతో ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని హెచ్చరిక బోర్డులు గాని, జాలిలు ఏర్పాటు చేయాలని పత్రికా విలేకరులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి ప్రేమ్ చంద్






**మిర్యాలగూడ, అక్టోబర్ 15,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ప్రేమ్ చంద్ రెస్ట్ స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికయ్యాడు. మంగళవారం హుజూర్నగర్ లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-14 కబడ్డీ పోటీలలో ఆడి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి జట్టు కు ఎంపికయ్యాడు. ఈనెల16,17,18 తేదీలలో హైదరాబాదులోని పటాన్ చెరువు లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడకు ఆడుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ తెలిపారు. విద్యార్థి ప్రేమ్ చంద్ ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుఅభిన ందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో ప్రావీణ్యము పొందాలని అన్నారు. వారి వెంట వ్యాయామ ఉపాధ్యాయిని వినోద, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్,ఉపేందర్, ముంతాజ్ బేగం, తావుర్య,సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ జానయ్య,జంగయ్య,స్వామి, లక్ష్మయ్య, మీనా, భవాని, రేణుక,నస్రీన్, సీమ,పేరయ్య,తనూజ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి ఈకేవైసీ తప్పనిసరి: ఏపీఓ రాజు

**పాలకవీడు, అక్టోబర్ 15)ప్రజా జ్యోతి):**

పాలకీడు మండలంలో ని 22 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనికి మొత్తం నమోదైన సంఖ్య 12218, ఈకేవైసీ



చేయించుకున్న వారి సంఖ్య 7894, మిగిలిన వారు 4320 మంది, ఉపాధి హామీ కార్మికులందరూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో భాగంగా ఉపాధి పొందాలనుకునే ప్రతి జాబ్ కార్డు కలిగిన వ్యక్తికి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ రాజు తెలిపారు. ప్రస్తుత ఉపాధి పనులు చేయాలంటే ముద్ర ఆధారిత హాజరు తప్పనిసరిగా అమలులో ఉన్నందున శ్రామికుల ఈ కేవైసీ పూర్తవ్వకపోతే వారికి పని అవకాశాలు లభించవు. ఈ కారణంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తాము నివసిస్తున్న గ్రామపంచాయతీకి వెళ్లి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తక్షణమే ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జాబ్ కార్డు ద్వారా హౌసింగ్, ఇతర ప్రభుత్వ పథకాల మంజూరు లోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నందున అది చెల్లుబాటు కావాలంటే ఈ కేవైసీ అవసరం అని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ మహిళ పోలీస్ కు గాయాలు



**వెంటనే స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ**

**ఆసుపత్రిలో సొంత డబ్బులతో వైద్యం చేయించిన ఎస్సై విజయభాయి**

**నల్లగొండ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)**

విధుల్లో పాల్గొనేందుకు డ్యూటీ పాయింట్ వద్దకు వెళుతున్న మహిళ కానిస్టేబుల్ కు గాయాలు కావడంతో వెంటనే స్పందించి ఆసుపత్రిలో చేర్పించి సొంత డబ్బులతో వైద్యం చేయించిన ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాయ్. నల్లగొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ సిరి నలగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద మధ్యాహ్నం 2 గంటల సమయంలో విధులు నిర్వహించేందుకు తన స్కూటీపై వెళ్తుంది. ఈ క్రమంలో వెనుకాల నుంచి వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు సదరు మహిళా కానిస్టేబుల్ స్కూటీని ఢీకొట్టడంతో మహిళ కానిస్టేబుల్ కిందపడి గాయాల పాలయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ విజయభాయి స్పందించి అక్కడికి చేరుకొని మహిళ కానిస్టేబుల్ ను జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి తన సొంత డబ్బులతో వైద్య సేవలు అందించారు. మహిళా కానిస్టేబుల్ ముఖానికి రక్త గాయాలు కావడంతో వైద్య చికిత్సలు అందించిన అనంతరం మహిళా కానిస్టేబుల్ సిరిని ఆమె తల్లికి అప్పగించి ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాయ్ మానవత్వాన్ని చాటుకున్నారు.

# త్రిబుల్ ఆర్ రూట్ మ్యాప్ పరిశ్రమలను కాపాడేలా ఉంది

## త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ ను శాస్త్రీయంగా రూపొందించాలి

## - సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

## భూ నిర్వాసితులకు మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించాలి. . ఎమ్మెల్సీ సత్యం

**చౌటుప్పల్, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి )**



త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం రూపొందించడం రూట్ మ్యాప్ సక్రమంగా లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ప్రకారం కోల్పోతున్న రైతుల భూములను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి బుధవారం పల్లా వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ ను ఆశాస్త్రీయంగా ఓ ఆర్ ఆర్ రోడ్డు నుంచి 40 నుంచి 60 కిలోమీటర్లు తీసుకొని, చౌటుప్పల్ కు ఉత్తర, దక్షిణ ప్రాంతంలో 28 కిలోమీటర్లు ఎందుకు కుదించారన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను పాము వంకర లాగా తిప్పుతూ ఒకచోట 50 కిలోమీటర్లు మరోచోట 60 కిలోమీటర్లు చౌటుప్పల్ దగ్గరికి వచ్చేసరికి 28 కిలోమీటర్లు ఇన్ని రకాలుగా మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయట పెట్టాలన్నారు. ఓ ఆర్ ఆర్ నుండి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ సమాంతర దూరం నుంచి మార్చాలన్నారు. ప్రస్తుత అలైన్మెంటు దివిస్ ఫార్మా కంపెనీని కాపాడడం కోసమే మార్చినట్టు తెలుస్తుందన్నారు. ఫార్మా కంపెనీల కోసం కాకుండా పేద రైతులను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలని, సన్న చిన్న కారు రైతులను నాశనం చేసి వారి శవాలపై రోడ్లు నిర్మిస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.... చౌటుప్పల్ మండలంలో ప్రస్తుత అలైన్మెంట్ మూలంగా విలువైన భూములు, ఇండ్లు, ప్లాట్లకు కూడా భారీ నష్టం వాటిల్లుతుందని, త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ 60 కిలోమీటర్ల దూరానికి మార్చాలని, అక్కడ కూడా భూమి పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని, లేని ఎడల బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం 3రెట్లు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అలాగే త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. అలాకాకుండా ఫార్మా కంపెనీల కొమ్ము కోస్తూ పేద రైతుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, భూ నిర్వాసితులు సంఘం నాయకులు చింతల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కురిమిద్దె శ్రీనివాస్, బోడ సుదర్శన్, కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్,పెరబోయిన మహేందర్, పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, భూ నిర్వాసితులు సందగళ్ళ మల్లేశం, జాల శ్రీశైలం, బోరం ప్రకాష్ రెడ్డి, గుండెబొయిన వేణు, మార్గం నరసింహ, సుర్కంటి శశికళ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ గా రాధారపు బిక్షపతి



**నార్కట్ పల్లి, అక్టోబర్ 15( ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్ ) నల్లగొండ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశము ధర్వేశిపురం లోని సదాశివ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ సమావేశమునకు జిల్లాలోని 33 మండలాలు ఆరు నియోజకవర్గాల ప్రతినిధులు హాజరైనారు. వీరు అందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ గా నార్కట్ పల్లి కి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, విద్యావేత్త అయిన రాధారపు బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో- కన్వీనర్ గా గంగాధరి వెంకటేశ్వర్లు మరో పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, జిల్లా నాయకులు నిమ్మన గోటి లింగయ్య, ఆమంచి విజయ్ కుమార్, చిట్టి మల్ల దశరథ ,బొడ్డుపల్లి రమేష్, ఎలిజాల వెంకన్న, బత్తుల కృష్ణయ్య, నిమ్మనగోటి వెంకన్న, నిదానపల్లి వెంకటస్వామి, కంభంపాటి సతీష్, తాడూరి చంద్రం, ఎగిరే శెట్టి అనిత, చిలువేరు సత్తయ్య, నిమ్మనగోటి శ్యాంప్రసాద్, కంచర్ల రాము, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15(ప్రజాజ్యోతి):**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఈ రీజియన్ ఫైవ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ మనమరాలు సోమిశెట్టి అమృత పుట్టిన రోజు సందర్భంగా,దండ రంగమ్మ జ్ఞాపకార్థం దండ శ్యాంసుందర్ రెడ్డి అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో బుధవారం బిల్డింగ్ నిర్మాణ ఉపాధి కార్మికులకు అల్పాహారంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ గుడిపురి




వెంకటేశ్వరరావు,ఆర్సీ కొండ సంతోష్,జడ్సీ కొండపల్లి లక్ష్మారెడ్డి, అసోసియేట్ ఎడిటర్ పెండెం చంద్రశేఖర్, ఆర్ఎస్ ఫణి కుమార్, సెక్రటరీ గుండా లక్ష్మయ్య , ట్రెజరర్ పాశం అనంతరావు, త్రివేణి హరి, మిరియాల రామ్మూర్తి, మిర్యాల వెంకటేశ్వర్లు,రవి,డోనర్స్ దండ శ్యాంసుందర్ రెడ్డి,దండ ఉపేందర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్స్ మరకాల వెంకట్ రెడ్డి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డిదిశ దినకర్మలో పాల్గొన్న మల్లికార్జున్ రెడ్డి

**నార్కట్ పల్లి, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి మండలంలో ఎనుగులుదోరి గ్రామానికి చెందిన మద్ది నర్సిరెడ్డి గారి తండ్రి మద్ది లింగారెడ్డి మరణించినారు.వారి దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసిన నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ రేగట్టెమల్లికార్జున్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో చెరువుగట్టుమాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ నార్కట్ పల్లిఎంపిటిసి పుల్లంల ముత్తయ్య, ఎనుగులదోరి సర్పంచ్ మహేశ్వరం సతీష్,



పన్నాల లచ్చి రెడ్డి ,మహేశ్వరం కృష్ణ .పన్నాల కృష్ణారెడ్డి, పాటీ శ్రీను రెడ్డి, గోదల వెంకట్ రెడ్డి, పన్నాల యాదగిరి రెడ్డి, పన్నాల బిక్షం రెడ్డి, సిగ మురళి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుమ్మి గోపాల్ రెడ్డి,పాల్గొన్నారు.

# నల్గొండ డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న టీపీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి

## ఏఐసీసీ పరిశీలకులకు వినతిపత్రం అందజేసిన వేణుధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్

**దేవరకొండ, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**

నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవిని ఆశిస్తూ కొండమల్లేపల్లి ప్రాంతానికి చెందిన కీలక నేతలు దరఖాస్తు చేసుకున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ప్రస్తుత కొండమల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ బుధవారం డీసీసీ అధ్యక్షుడి నియామక ప్రక్రియలో పాల్గొన్నారు.దేవరకొండ నియోజకవర్గంలోని మార్కెట్ యార్డులో జరుగుతున్న అభిప్రాయ సేకరణ ప్రక్రియలో భాగంగా వారు ఏఐసీసీ సెక్రటరీ మరియు ఏఐసీసీ పరిశీలకులు బిశ్వాత్ రాజా మహతిని కలిశారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ వారు పరిశీలకులకు దరఖాస్తు చేసుకున్నారు.



# అక్రమ కట్టడాలను తొలగించాలి : బిజెపి నేత శంకరయ్య

చౌటుప్పల్, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి )



: చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో జరుగుతున్న అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని చౌటుప్పల్ ఊర చెరువు ను, అక్రమ కట్టడాలను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా శంకరయ్య తదితర నాయకులు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో లక్కారం చెరువు నిండి అలుగు ద్వారా చౌటుప్పల్ ఊర చెరువులోకి వర్షపు నీరు వచ్చి ఊర చెరువు నిండితే చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజలకు దహన సంస్కారాలకు సంబంధించిన స్థలం మునిగిపోయే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు కల్పించుకొని ప్రజలకు దహన సంస్కారాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలన్నారు. లేనిపక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు పట్టణ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా చౌటుప్పల్ ఊర చెరువు నిండి అలుగు పోస్తే వలిగొండ రోడ్డులో గల ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల వలన బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నందున ఆ అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్ మారగోని గణేష్, బూత్ అధ్యక్షులు పాశం భరత్, ఎర్రగొని సత్యనారాయణ, గుండెపల్లి వెంకటరెడ్డి, పబ్బు నాగరాజు, బి మనోజ్, సిహెచ్ జగన్ పాల్గొన్నారు.

# రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ కు వినతి



చౌటుప్పల్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ) :

నిషేధిత జాబితా నుంచి తమ భూములను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకుడు అర్థ వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని అల్లాపురం గ్రామ బాధిత రైతులు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 106లో అల్లాపురం రైతులకు పట్టా భూములున్నాయని, 2018 లో రైతులకు పట్టాదారు పాస్ బుక్కులు ఇచ్చారని, పాస్ బుక్కులు వచ్చి 8సంవత్సరాలు అవుతున్నా,అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 106 ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ రాచకొండ రెవిన్యూ పరిధిలోని 106 సర్వే నెంబర్ ను పూర్తిస్థాయిలో సర్వే చేయించి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో అల్లాపురం గ్రామ రైతులు వరకాంతం రవీందర్ రెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి, భూతం లింగస్వామి, భూతం యాదయ్య, బొడ్డు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ఆర్ఎస్ఎస్ ను బ్యాన్ చేయాలి: యూత్ కాంగ్రెస్

## – నార్కట్పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

నార్కట్ పల్లి, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి ):

యువ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆనంద్ అజిని వారి ఆర్ఎస్ఎస్ నాయకుల చేత చాలాసార్లు లైంగిక వేధింపులకు గురై, చివరకు సూసైడ్ చేసుకొని జీవితాన్ని కోల్పోవడంతో ఆ ఘటనను ఖండిస్తూ ఆర్ఎస్ఎస్ బిజెపి వారి నిజం బయటపడింది. ఈ దేశంలో ఆర్ఎస్ఎస్ ను బ్యాన్ చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం నార్కట్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



తిరుగుడు రవి యాదవ్, నార్కట్పల్లి మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింత మనోజ్ కుమార్, మరియు నార్కట్పల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బింగి మహేష్, మాదాసు విజయకుమార్, బోడ సత్యనారాయణ, యుగంధర్, సతీష్, గణేష్, చింత సతీష్, మహేందర్, చెరుకు సాయి గణేష్ మేడ బోయిన గణేష్ పాల్గొన్నారు.

# చండూరు హై స్కూల్ లో పోషణ మాసం కార్యక్రమం

చండూరు అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి):

బుధవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం



కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య కుమారి, పిల్లలకు పోషణ వాటికి సంబంధించిన పదార్థాల గురించి వివరించడం జరిగినది. రోజు మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్స్, విటమిన్స్, అన్ని ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, సిరి ధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు ,గుడ్లు వీటిలో ఉండే పోషక విలువల గురించి వివరించడం జరిగినది. మిల్లెట్స్ గురించి వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి, ఏసీడిపిఓ వెంకటమ్మ, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కోటేశ్వర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం, సూపర్వైజర్ – యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు సునీత , కేదారి, జగదీశ్వరి, అస్మా బేగం, సునీత , విజయనిర్మల, పాల్గొనడం జరిగినది.

# ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు సద్వినియోగం చేసుకోవాలి.

నాగారం అక్టోబర్ 15 ప్రజా జ్యోతి.

ప్రభుత్వం అందించే ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు రైతులు సద్వినియోగం చేసుకొని మూగ జీవాలను కాపాడుకోవాలి అని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి.శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామం ఉచిత గాలి కుంటు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం ఉంటుంది అని అన్నారు. ఎఫ్ ఎం డి వ్యాక్సిన్ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి పశువులకు తప్పక వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు సహాయ సంచాలకులు బి. వెంకన్న తుంగతుర్తి సహాయ సంచారకులు డాక్టర్ బి.రవి ప్రసాద్ మండల పరిషత్ వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి డాక్టర్ ఏ నరేష్ డాక్టర్ పి.మౌనిక ప్రియదర్శిని పసునూరు జేవివో వై నాగరాజు ఎల్ ఎస్ ఏ టి మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఎమ్మెల్యే

నాగారం అక్టోబర్ 15 ప్రజా జ్యోతి.

రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధమానుకోట గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ సీఈవో విజయకృష్ణ



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య పానుగంటి నరసింహ రెడ్డి ఎలమకంటి సోమయ్య ఇంద్రసేనారెడ్డి నాతి వీరమల్లు కన్నెబోయిన వెంకట బిక్షం బండగోర్ల జనార్ధన్ అశోక్ రెడ్డి కరుణాకర్ బాలకృష్ణ బిక్షం నరేష్ సురేష్ రామ్మూర్తి ఐకెపి నిర్వాహకులు మేడి సరిత మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లా

**భవిష్యత్ లోనూ అద్భుతమైన విజయాలు సాధించాలి**

**సమాజాన్ని నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తుంది**

**నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి**

**కల్పించేందుకే ఈ నెల 25 న మేఘా జాబ్ మేళా**

**మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కోదాడ టౌన్,అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి):

ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు సూర్యాపేట కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గడిచిన లోకసభ ఎన్నికలలో సాధించిన ఫలితాలే ఇందుకు అద్దం పడుతున్నాయన్నారు.యావత్ భారతదేశం లోనే లోకసభ ఎన్నికల్లో హుజూర్నగర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లోనూ కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అకుంఠిత దీక్ష,శ్రమ లు ఈ విజయాల వెనుక ఉన్నాయన్నారు.సమాజానికి నిరుద్యోగ సమస్య పెను సవాల్ గా మారిందన్నారు. అటువంటి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 25 న హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో మేఘా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సుమారు 150 కంపెనీలు పాల్గొనే ఈ మేఘా జాబ్ మేళాలో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు.ఐటీ,ఫార్మా వంటి పరిశ్రమలతో పాటు వివిధ పరిశ్రమలు మేఘా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ నియామకాలు చేపడుతాయన్నారు.సింగరేణి కాలరీస్ ,డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణా సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ మేఘా జాబ్ మేళలో పాల్గొనే




సూర్యాపేట జిల్లా సంచలన రికార్డులు నమోదు చేసుకుందని ఆయన చెప్పారు.హుజుర్నగర్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీ సాధించగా కోదాడ లో 97 వేలు,సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాలలో 70 వేల మెజారిటీ సాధించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగతన్ సృజన్ అభియాన్ సదస్సుతో పాటు నూతన డి.సి.సి ఎంపిక కోసం హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం రోజున కోదాడ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించారు.

ఏ.ఐ.సి.సి పరిశీలకుడు సారత్ రౌత్,స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ, డి.సి.సి ప్రెసిడెంట్ చెవిటివెంకన్న యాదవ్,డి.సి.సి డెలిగేట్లు సి.హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,దొంగరి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా వారందరికీ వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పదవ తరగతి పూర్తి చేసుకున్న వారి నుండి డిగ్రీ,పి.జి ,ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ లతో పాటు వివిధ వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసుకున్న వారందరూ ఇందులో పాల్గొన వచ్చని ఆయన చెప్పారు.

ఏ.ఐ.సి.సి పరిశీలకుడు సారత్ రౌత్ మట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా ఈ తరహా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ శ్రేణుల అభీష్టానికి అనుగుణంగా నియమకాలు ఉంటాయని అందుకే అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,పి.సి.సి డెలిగేట్లు లక్ష్మీ నారాయణ రెడ్డి,దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర నిందితులు అరెస్టు

**శ్రీగంధం చెట్లను నరికి షాగను అమ్ముకుంటున్న..**

**శ్రీగంధం చెట్లే వాళ్ల టార్గెట్**

**అధిక డబ్బులు సంపాదించవచ్చు అనే దురాశతో**

**నిందితుల నుండి రెండు బైకులు, మూడు సెల్ ఫోన్లు, ఇతర సామాగ్రి స్వాధీనం**

**నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి**

నల్లగొండ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి )

గత రెండు నెలలుగా నల్లగొండ జిల్లా, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో రైతులు కొన్ని సంవత్సరాలుగా పెంచుకున్న శ్రీగంధం చెట్లను నరికి షాగను అమ్ముకుంటున్న అంతర్ రాష్ట్ర నిందితులను నల్లగొండ జిల్లా పోలీస్ లు అరెస్టు చేసారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను నల్లగొండ డి.ఎస్.పి, కె.శివరాం రెడ్డి బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో గత రెండు నెలలుగా రైతులు కొన్ని సంవత్సరాల కాలం పాటు పెంచుకున్న శ్రీగంధం చెట్లను అక్రమంగా నరికి దొంగతనాలకు పాల్పడుతున్నారని డి ఎస్పి శివరాం రెడ్డి అన్నారు. అర్ధ రాత్రి సమయములో కనగల్ మండల పరిధి లోని నేషనల్ హైవే సమీపములోని ఒక శ్రీ గంధం చెట్లు ఉన్న చిలుక విద్యాసాగర్ తోట లోకి వెళ్ళి చెట్లు కోసే రంపం మిషన్ లు, గొడ్డల్లు, ఉపయోగించి తోటలో 10 శ్రీగంధం చెట్ల మొద్దులు దొంగిలించుకొని, ఇంకా 5 శ్రీగంధం చెట్లు నరికి వదిలివేసారు అని చిలుక విద్యాసాగర్ రెడ్డి పిర్యాదుపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్పి శరత్ చంద్ర పవర్, ఆదేశాల ప్రకారం, నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి ఆధ్వర్యములో నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయుచుండగా, బుధవారం ఉదయం సమయంలో కనగల్ పోలీసులు రంగారెడ్డి బంగ్లా వద్ద వాహానాలు తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు బైక్ లపై వెతున్న ముగ్గురు వ్యక్తులు





అనుమానస్పదముగా వెళు తుండగా వారిని కనగల్ పోలీస్ వారు పట్టుబడి చేసి తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న 3 రంపాలు, 3 గొడ్డల్లు, ఫెన్సింగ్ వైర్ కట్ చేసే ఒక కట్టర్, ఒక ఆక్సల్ బ్లేడ్, మూడు మొబైల్ ఫోన్ లు రెండు బైక్ లను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. మొత్తం ఆరుగురు నేరస్తులను అదుపులోకి తీసుకున్నారు. భాహు లక్ష్మణ్ గైక్వాడ్ అందరు మధ్య ప్రదేశ్ రాష్ట్రము, అజుబా గవన్ గ్రామం, రిటీ తహసిల్, కట్నీ మరియు పన్నా జిల్లాలకు చెందిన వారు. దేశము లోని వివిధ ప్రాంతలో సంచార జీవనము గడుపుతుంటారు. అధిక డబ్బులు సంపాదించవచ్చు అనే దురాశతో దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. నిందితుల పై వివిధ పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్ల క్రింద కేసుల నమోదు చేశారు. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో చేదించిన సిఐ చందూర్ కె ఆధి రెడ్డి,ఎస్సై లు కె రాజీవ్ రెడ్డి, కనగల్, ఎన్. వెంకన్న, చందూర్, డి. సైదా బాబు, నల్లగొండ రూరల్, సి ఐ రైటర్ వి. రమేష్, జానకి రాములు, తిరుమలేష్, శ్రీకాంత్, రాజు, బాలకోటి, శంకర్, శేఖర్, బి. సురేష్, సిహెచ్.రమేష్, టి.వెంకట్ రెడ్డి లను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అభినందించారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక

హాలియా,అక్టోబర్15 (ప్రజా జ్యోతి)

ఈనెల 14న సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ లో జరిగిన 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14 కబడ్డీ పోటీలలో నల్గొండ జిల్లా ప్రథమ స్థానం సాధించింది. నల్లగొండ జిల్లా తరఫున ఆకాంక్ష హై స్కూల్ విద్యార్థులు రమావత్. జగన్ రమావత్.అనిల్ లు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఈనెల 15 16 17 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ తెలిపారు.రాష్ట్రస్థాయి కి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు డైరెక్టర్ పున్నం శ్రీనుబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో పి ఈ టి ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం(సి పి ఆర్) పై అవగాహన కార్యక్రమం



**మునగాల అక్టోబర్ (15 ప్రజాజ్యోతి):-**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సి పి ఆర్) పై మునగాల మండలం తాడువాయి గ్రామ పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూలు నందు విద్యార్థులకు డాక్టర్ వినయ్ , డాక్టర్ వైష్ణవి , ఆరోగ్య విస్తరణ అధికారి బి. భాస్కర్ రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె పోటు సంభవించినట్లయితే వెంటనే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సి పి ఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్లు, విద్యార్థులు, ఆశ కార్యకర్త మయూరి, పాల్గొన్నారు.

# నాపై కుట్ర చేసి బయటకు గెంటేశారు..

### అందుకే కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం లేదు

### 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత

### పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోలు

### సామాజిక తెలంగాణ అన్నందుకు తన మీద కుట్రలు చేశారన్న కవిత

**హైదరాబాద్:**

సామాజిక తెలంగాణ కోసం నిలబడినందుకే తనపై కుట్రలు చేసి బీఆర్ఎస్ నుంచి తనను బయటకు పంపించారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావాలని పిలుపునివ్వడం తప్పా అని ఆమె ప్రశ్నించారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, సామాజిక తెలంగాణను ఇంకా సాధించలేకపోయామని ఆమె వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్క రించారు. ఈ పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రా లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక చైత న్యం కోసమే ఈ యాత్ర అని స్పష్టం చేశారు. తమ దారులు వేరైన ప్పుడు కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం సముచితం కాదని భావించినట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయని అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని కవిత అన్నారు. నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైనవారని, వారికి అన్నీ విషయాల పట్ల అవగాహన ఉంటుందని కవిత అన్నారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# పశు సంపద అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలి





### గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రతి ఒక్కరూ వేయించుకోవాలి - ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ,అక్టోబర్ 15, ( ప్రజాజ్యోతి ):**

పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం దృష్టిసారించి పశు సంపద పెరుగుదలపై అధికారులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో నిర్వహించిన పశు సంపద సంరక్షణలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో పశు సంపద తగ్గిపోతున్న క్రమంలో పాడి పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించడంతో పశుపోషణ తగ్గిపోయిందన్నారు. గ్రామాల్లోని రైతులకు సరైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మూగజీవాల సంరక్షణ కోసం అధికారులు దృష్టి సారించి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# నేలకొరిగిన తెలంగాణ ఉద్యమ కెరటం

### - రైలు ప్రమాదంలో చనిపోయిన కీత వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి,అక్టోబర్ 15,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన కీత వెంకటేశ్వర్లు బుధవారం రైలు ప్రమాదంలో మృతి చెందాడు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఈ ప్రాంతం నుంచి చురుకైన పాత్ర పోషించారు.వ్యక్తిగత పనులపై వెంకటేశ్వర్లు ఢిల్లీ వెళ్తుండగా మార్గమధ్యలో జార?ండ్ రాష్ట్రంలోని కడారు ప్రాంతంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి ప్రమాదానికి గురై చనిపోయినట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో కేసీఆర్ కి మద్దతుగా ఈ ప్రాంతంలోని తెలంగాణ ఉద్యమ పోరాటంలో తనదైన శైలిలో పోరాటం చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందాడు.కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన సమయంలో వెంకటేశ్వర్లు కూడా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు.తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని, వరంగల్ జిల్లాను జయశంకర్ జిల్లాగా ప్రకటించాలంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నాగార్జునసాగర్ లోని నీటి వాటాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందంటూ చెరువు కట్టపై నిరాహార దీక్ష చేపట్టాడు.ఈ ప్రాంతంలో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో జాప్యం జరుగుతున్న సమయంలో కొంత మానసిక ఆందోళనకు గురై అనారోగ్యం పాలయ్యాడు. నిరంతరం తెలంగాణ అంటూ, ఉద్యమం అంటూ ప్రతి కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర్లు ఒక సందర్భంలో మానసిక స్థితిని కోల్పోయినట్లు అందరూ భావించారు.వెంకటేశ్వర్లు మాత్రం తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ప్రతి కార్యక్రమాన్ని పాలుపంచుకున్నాడు.వెంకటేశ్వర్లు రైలు ప్రమాదంలో చనిపోవడం పట్ల మండల బిఆర్ఎస్ నాయకులు, మలిదశ ఉద్యమ కారులు సంతాపం వ్యక్తం చేశారు.జార?ండ్ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వెంకటేశ్వర్ల కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు బయలుదేరినట్లు స్థానికులు తెలిపారు.ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమ కెరటం ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో చనిపోవడం స్థానికులను కలచివేసింది.

